చదువు

■ e-mail: edc@eenadu.in

10

హైదరాబాద్ ఈనాడు

బుధవారం ఫిబ్రవరి 8, 2023

బయోటెక్ పీజీతో ఏ అవకాశాలు?

బయో టెక్నాలజీలో పీజీ చేయాలనుంది. తెలుగు రాష్ట్రాల్లో ఏ యూనివర్సిటీల్లో ఈ కోర్సు ఉంది? ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి. – గణేష్

బయోటెక్నాలజీలో పీజీ కోర్సు రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీల్లో, ప్రైవేటు కళాశాలల్లో ఉంది. తెలంగాణలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, ఎన్ఐటీ వరంగల్, కాకతీయ యూనివర్సిటీలు ఈ కోర్సును అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆంధ్రా యూనివర్సిటీ, శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ/ అనంతపురం, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీల్లో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ కోర్సు చదివే అవకాశం ఉంది. బయోటెక్ పీజీ చేసినవారికి ప్రభుత్వ, ప్రైవేటు పరిశోధన సంస్థల్లో ఉపాధి లభిస్తుంది. సీడ్, బయోటెక్ కంపెనీలు, వ్యవసాయ పరిశోధన సంస్థలు, ఫుడ్ పరిశ్రమలు, బయో ప్రాసెసింగ్, ఫార్మా, కెమికల్ కంపెనీలు, ఎన్విరాన్‌మెంటల్ రిసెర్చ్ సంస్థల్లో, బోధన రంగంలో ఉద్యోగావకాశాలుంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

సివిల్ ఇంజినీరింగ్
సంస్థ: ఆర్చ్‌స్లేట్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: 17 ఫిబ్రవరి
అర్హతలు: సివిల్ ఇంజినీరింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/10af8a

కాపీ ఎడిటింగ్
సంస్థ: అవేసా
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: 17 ఫిబ్రవరి
అర్హతలు: బ్రిటిష్ ఇంగ్లిష్, కాపీరైటింగ్, ఇంగ్లిష్ రాయడం, గూగుల్ సూట్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/b68b8e

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: ఐఓటీరెడీ
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: 17 ఫిబ్రవరి
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/0b627c

హైదరాబాద్‌లో

రియాక్ట్‌జేఎస్ డెవలప్‌మెంట్
సంస్థ: ఓఎస్ఓఎస్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: 16 ఫిబ్రవరి
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావాస్క్రిప్ట్, టైప్‌స్క్రిప్ట్ నైపుణ్యాలు
internshala.com/i/b4d488

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: డాక్టర్.స్మార్ట్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 17 ఫిబ్రవరి
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, క్రియేటివ్ సూట్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రొ, కేన్వా నైపుణ్యాలు
internshala.com/i/193902

కంటెంట్ రైటింగ్
సంస్థ: డాక్టర్.స్మార్ట్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 17 ఫిబ్రవరి
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/7f7efe

చిన్నప్పుడు మూడునాలుగు అంకెల కూడికలు, తీసివేతలు కూడా కళ్లు మూసుకుని మనసులో చేసేవాళ్లం. కానీ ఇప్పుడు రెండంకెల లెక్కనూ ఫోన్‌లో కాలిక్యులేటర్ తెరిచి వేసి చూస్తున్నాం. లెక్క చేయడం రాక కాదు... అవకాశం ఉండగా ఎందుకులే కష్టపడటం అనే భావన!

ఇది ఒక స్థాయి, వయసు వచ్చేశాక అయితే కొంత పర్వాలేదు. కానీ విద్యార్థిగా ఉన్నప్పుడే ఇటువంటి ఆలోచనాధోరణి ఏర్పడితే? ఇందుకు మనిషి మేధను మించిన అత్యాధునిక పరిజ్ఞానం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విద్యార్థులకు సాయపడుతుంటే..? ఈ షార్ట్‌కట్ పద్ధతుల వల్ల వచ్చే నష్టాలేంటి? దీన్ని సక్రమంగా మాత్రమే వినియోగించే విధానాలేంటి? పరిశీలిద్దాం.

ఏఐ.. ఎలా వాడాలి? ఎలా వాడొద్దు?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ శతాబ్దపు అత్యద్భుత సృష్టి అంటే ఆశ్చర్యం అక్కర్లేదు. మనుషులకు దీటుగా ఆలోచించే ఈ టెక్నాలజీ.. ఇప్పుడు అన్నింటా రంగప్రవేశం చేస్తోంది. ముఖ్యంగా ఏఐతో నడిచే చాట్ జీపీటీ, గిట్‌హబ్, బ్లాక్‌బాక్స్ వంటి వాటి గురించి ప్రస్తుతం విద్యారంగంలో అధికంగా చర్చ జరుగుతోంది. మితిమీరిన వీటి ప్రమేయం విద్యార్థులను పక్కదోవ పట్టిస్తుందనే ఆందోళన అంతటా వ్యక్తమవుతోంది. ఎందుకిలా అన్నది విద్యార్థులంతా తెలుసుకోవడం చాలా ముఖ్యం.

అసలు ఏంటివి?

ఓపెన్‌ఏఐ జీపీటీ-3 ఆధారిత చాట్‌బోట్‌నే 'చాట్‌జీపీటీ' అంటున్నారు. భాషలను ఉపయోగించడం - భావ వ్యక్తీకరణలో బహుశా దీన్ని మించిన టెక్నాలజీ ప్రస్తుతం వేరే ఏదీ లేదేమో. వినియోగదారుడితో నేరుగా సంభాషించగలిగి అతడికి కావాల్సిన ఏ సమాచారాన్ని అయినా క్షణాల్లో ఇవ్వగలగడం దీని ప్రత్యేకత. ఇందులో మొత్తం ఆటోమేషన్ ఉంటుంది. ఇది ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలదు, కథలు రాయగలదు, ఒక భాష నుంచి మరో భాషకు తర్జుమా చేయగలదు, ఇవేకాక భాషకు సంబంధించిన ఎన్నో పనులను చాలా సులువుగా చేసేయగలదు.

ఎందుకు భయం?

అయితే వీటి మీద అమితంగా ఆధారపడటం అలవాటైతే... అది విద్యార్థులు పాఠాలు నేర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రతిదానికీ మెషిన్ వాడటం అలవాటైన విద్యార్థులు మానసిక వికాసంలో వెనకబడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అది చెప్పినదంతా నమ్మడం, పనిచేయకపోతే ఉండలేకపోవడం, తెలిసీతెలియకుండా వాడి ఇబ్బందులపాలు కావడం, మనుషులకంటే కూడా వీటినే అధికంగా ఇష్టపడటం... ఇలా చాలా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. అసైన్‌మెంట్లు, ప్రాజెక్ట్ వర్క్‌లు, రికార్డ్స్ రాయడంలో ఏఐని ఉపయోగిస్తే చీటింగ్‌గా పరిగణించాలని ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు విద్యాసంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. సంస్థల ప్రాంగణాల్లో ఈ అప్లికేషన్లు వాడటాన్ని నిరోధించాలని అధ్యాపకులు కోరుతున్నారు.

విద్యార్థులకు ఎలా ఉపయోగం?

ఏఐని ఉపయోగించడం ద్వారా టీచర్లు, పుస్తకాల సహాయం లేకుండా సులువుగా పాఠాలు నేర్చుకోవచ్చు. వారి హోంవర్క్, అసైన్‌మెంట్లు, పరీక్షల సన్నద్ధతలో ఇది సహాయకారిగా ఉండగలదు. కావాలంటే సెకన్ల వ్యవధిలో వ్యాసాలు రాసివ్వగలదు. ఏదైనా విషయం అర్థం కాకపోతే చక్కగా వివరించగలదు. పదాలను, వ్యాకరణాన్ని ఉపయోగించడంలో విద్యార్థులకు సూచనలు ఇవ్వగలదు. మొత్తంగా వారికో మంచి స్నేహితుడిలా మెలగగలదు.

« అలాగే కోడింగ్‌కు సంబంధించి గిట్‌హబ్, బ్లాక్‌బాక్స్ అనేవి ఏఐ ఆధారిత అత్యాధునిక ప్లాట్‌ఫామ్స్. వీటి ద్వారా వినియోగదారులు కోడ్ చేయడం చాలా చాలా సులువైపోతుంది. ముఖ్యంగా బ్లాక్‌బాక్స్‌లో అయితే దీని ప్రాసెస్, ఆపరేషన్స్ ఏంటో వినియోగదారులకు తెలియదు. అంటే దీని ఏఐ మెథడ్, అల్గారిథమ్ ఎలా పని చేస్తుందో మనకు తెలిసే అవకాశం లేదు. మనం ఇచ్చే సమాచారం, చేస్తున్న పనులను అది ఎంత లోతుగా నిక్షిప్తం చేసుకుంటుంది, ఆ ఇన్ఫర్మేషన్‌ను తిరిగి ఎందుకు ఉపయోగిస్తుందనే సమాచారం మనం ఊహించలేం. అందుకే దీన్ని బ్లాక్ బాక్స్ అని పిలుస్తున్నారు.

« అలాగే ఈ చాట్‌జీపీటీ ఇచ్చే సమాచారం అంతా నిజమే అనుకోవడానికి లేదు. అందులో తప్పులు కూడా ఉండే ఆస్కారం ఉంది. ఏఐతో మాట్లాడటం అలవాటైన విద్యార్థులు పారంపై అంతగా శ్రద్ధ పెట్టలేరు.

« ఇది ప్రశ్నలకు సులభమైన రీతిలో జవాబులు ఇచ్చేయడం వల్ల విద్యార్థుల్లో క్రిటికల్ థింకింగ్, సమస్యా పరిష్కార (ప్రాబ్లం సాల్వింగ్) నైపుణ్యాలు తగ్గిపోయే ఆస్కారం ఉంది. ఇవి లేని విద్యార్థులు తరగతిలోనూ, జీవితంలోనూ వెనకబడిపోయే ప్రమాదం ఉంది!

« బ్లాక్‌బాక్స్ ఏ కోడ్‌ను అయినా క్షణాల్లో రాసి ఇచ్చేస్తుంది. మనకు కావాల్సిన అంశాన్ని టైప్ చేయగానే వెంటనే దానికి సంబంధించిన కోడ్ ఏ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లో కావాలంటే అందులో తెరపై ప్రత్యక్షమవుతుంది. కంప్యూటర్ సైన్స్, కోడింగ్‌కు సంబంధించిన కోర్సులు చదువుకునే విద్యార్థులు దీనికి అలవాటు పడితే సొంతంగా ఏ చిన్న కోడ్ రాయాలన్నా ఇబ్బంది పడతారు. ఇది చివరికి వాళ్ల కెరియర్‌నే ప్రమాదంలో పడేస్తుంది.

« ఇటువంటి ఉత్పత్తులను కంపెనీలు మరింతగా తయారుచేస్తున్నాయి. ఇది కరెక్టా కాదా అన్న విషయంపై ఇప్పటికే చర్చ జరుగుతోంది. కానీ ఆధునిక టెక్నాలజీని పూర్తిగా దూరం పెట్టడం సాధ్యం కాదు, దాని వల్ల కలిగే ప్రయోజనాలను తోసిపుచ్చలేం. కావాల్సినదల్లా ఎలా ఉపయోగించాలి అనే విచక్షణ మాత్రమే!

చేయాల్సినవి..

1. « ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్న కాలంలో మరింతగా మన జీవితంలోకి చొచ్చుకురానున్న మార్పు. దీన్నుంచి దూరం తప్పుకోవడం అంత సులభం కాదు. అలా అని పూర్తిగా దాని చేతుల్లోకి వెళ్లిపోవడమూ సరికాదు. మధ్యేమార్గంగా వినియోగించడం సాధన చేయాలి. అవసరం మేరకే వాడాలి. నైపుణ్యాలు నేర్చుకునే చోట ఎంతమాత్రం రాజీపడకూడదు.

2. « చదువు పట్ల నిజాయతీగా ఉండాలి. ఈ రోజుకి ఏఐని ఉపయోగిస్తే మన పని కానిచ్చేయవచ్చు. కానీ అలా చేయడం ఎప్పటికైనా మనకే నష్టమనే విషయాన్ని గమనించాలి. ఒక్కసారి ఏదైనా టాపిక్ సరిగ్గా నేర్చుకోకపోతే... మళ్లీ దాన్ని సాధన చేసే అవకాశం రాకపోవచ్చు. పాఠాలు చదవాల్సినవి ఇంకా ఎన్నో ఉంటాయి. ఏడాదంతా ఎలాగోలా నెట్టుకొచ్చినా పరీక్షల్లో కచ్చితంగా మనం చదివిందే రాయగలమనే విషయాన్ని గమనించాలి.

3. « వీటిని ట్యూటర్‌గా ఉపయోగించుకోవడానికి, సందేహాల నివృత్తికి వాడుకోవడం మంచిదే. పూర్తిగా దూరంగా ఉండాల్సిన అవసరం లేదు. అయితే ఆ వాడే విధానం ఎలా ఉందనేది ముఖ్యం. సరిగ్గా ఉపయోగించుకుంటే ఇవి చాలా ప్రభావవంతమైన టీచింగ్ టూల్స్!

4. « వికి తన ప్రాజెక్టు వర్క్ చేయడం చాలా బోరింగ్‌గా ఉంది. తను చేయాల్సిన టాస్క్‌లను ఏఐకి అప్పగించాడు. అది చెప్పిన సమాచారం ఉన్నదున్నట్లుగా రాసేసుకుని పని అయిపోయిందని రిలాక్స్ అయిపోయాడు.

« మ్యాకు తన ప్రాజెక్టు వర్క్ చేయడం చాలా బోరింగ్‌గా ఉంది. ఎంత ప్రయత్నిస్తున్నా పని ముందుకు సాగడం లేదు. ఇక ఇలా కాదనుకుని ఏఐ సహాయం తీసుకుని.. తన సందేహాలను నివృత్తి చేసుకుంది. కొత్త విషయాలు తెలుసుకుంది. మరింత లోతుగా అధ్యయనం చేసి ఎక్కడ సమస్య ఉందో, ఎందుకు తన పని ముందుకు కదలడం లేదో గుర్తించింది. వెంటనే వాటిని చక్కదిద్ది చకచకా తన పని చేసి హాయిగా రిలాక్స్ అయ్యింది.

« రెండు సందర్భాల్లోనూ ఉన్నది ఒకే పరిస్థితి. కానీ దాన్ని రవి, రమ్య ఎలా ఎదుర్కొన్నారు.. అనేదే ఇక్కడ ప్రశ్న. టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించుకుని మరింత నేర్చుకుంటామో... దాని చేతుల్లో కీలుబొమ్మల్లా మారిపోతామో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సింది మనమే!

ప్రేమ్‌జీ విద్యాసంస్థల్లో... ప్రతిష్ఠాత్మక కోర్సులు

నాణ్యమైన విద్యను సామాజిక దృక్పథంతో, లాభాపేక్ష లేకుండా అందిస్తోన్న సంస్థల్లో అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం విశిష్టమైనది. ఈ సంస్థ.. ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఎడ్, బీఏ, బీఎస్సీ, ఎంఏ, ఎల్ఎల్ఎం కోర్సులు అందిస్తోంది. వాటిలో రెగ్యులర్ ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. పరీక్షలో చూపిన ప్రతిభ, ఇంటర్వ్యూలతో అవకాశం కల్పిస్తారు. ప్రతిభావంతులైన పేదలు ఉచితంగా విద్యతోపాటు వసతి, భోజనం పొందవచ్చు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారిలో సామాజిక స్పృహ పెంచడానికి అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం ఎన్నో ఏళ్ల నుంచీ కృషి చేస్తోంది. నిష్ణాతులైన బోధన సిబ్బంది, ఆధునిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం అన్నింటి మేళవింపుతో బెంగళూరులో ఈ విశ్వవిద్యాలయం నెలకొల్పారు. భోపాల్‌లోనూ మరో క్యాంపస్ అందుబాటులోకి తెస్తున్నారు. సామాజిక అవసరాలు నెరవేరేలా, సమాజానికి నాణ్యమైన మానవ వనరులు అందించే విధంగా ఈ సంస్థ కోర్సులు రూపొందించింది. సైన్సెస్, ఆర్ట్స్, హ్యూమానిటీస్, న్యాయ విద్య, బోధన రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో చదవడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. అన్ని కోర్సుల విద్యార్థులకూ ఉమ్మడి కరిక్యులమ్‌తోపాటు, ప్రతి కోర్సులోనూ మేజర్ (కంపల్సరీ), ఎలెక్టివ్‌లు ఉంటాయి. కోర్సులన్నీ ఫుల్ టైం రెసిడెన్షియల్ విధానంలో అందిస్తున్నారు.

ఇవీ కోర్సులు

యూజీ

✦ **బీఏ:** ఎకనామిక్స్, ఇంగ్లిష్, ఫిలాసఫీ, హిస్టరీ, సోషల్ సైన్స్. ✦ **బీఎస్సీ:** మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ సస్టెయినబిలిటీ. ✦ **బీఎస్సీ బీఎడ్:** బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్. **అర్హత:** సంబంధిత గ్రూప్‌లో 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత లేదా ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం కోర్సులు చదువుతున్నవారై ఉండాలి. వయసు 21 ఏళ్లలోపు ఉండాలి.

పీజీ

✦ **ఎంఏ:** ఎడ్యుకేషన్, డెవలప్‌మెంట్, పబ్లిక్ హెల్త్, ఎకనామిక్స్ (రెండేళ్లు) ✦ **ఎల్ఎల్ఎం:** లా అండ్ డెవలప్ మెంట్ (ఏడాది వ్యవధి కోర్సు) **అర్హత:** ఎకనామిక్స్ కోర్సుకు డిగ్రీలో ఆ సబ్జెక్టును చదివుండాలి. మిగిలిన వాటికి ఏ విభాగంలోనైనా డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎల్ఎల్ఎం: లా అండ్ డెవలప్‌మెంట్ కోర్సులోకి ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణులు, చివరి సంవత్సరం కోర్సు విద్యార్థులు అర్హులు.

కొత్తగా ప్రారంభమవుతోన్న భోపాల్ క్యాంపస్‌లో.. బీఏ హిస్టరీ, బీఎస్సీ బయాలజీ, ఎంఏ ఎడ్యుకేషన్, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులు ఉన్నాయి.



దరఖాస్తుకు చివరి తేదీ: పీజీ కోర్సులకు ఫిబ్రవరి 12, యూజీలకు మార్చి 9.
పరీక్ష తేదీ: పీజీకి మార్చి 12, యూజీకి ఏప్రిల్ 9
వెబ్‌సైట్: https://azimpremjiuniversity.edu.in

ఆన్‌లైన్‌లో..
ఈ సంస్థ ఆన్‌లైన్‌లో డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులు అందిస్తోంది. ఆసక్తి ఉన్నవారు వీటిలోనూ చేరవచ్చు. దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.
డిప్లొమా: ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, లెర్నింగ్ డిజేబిలిటీ.
పీజీ డిప్లొమా: రిసెర్చ్ ఫర్ సోషల్ యాక్షన్, డెవలప్ మెంట్ లీడర్‌షిప్.

యూజీ పరీక్షలో..
బీఏ, బీఎస్సీ, బీఎస్సీ-బీఎడ్ అన్ని కోర్సులకూ ఉమ్మడిగానే పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో రెండు విభాగాలుంటాయి. ఆబ్జెక్టివ్ విభాగంలో ఇంగ్లిష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ రీజనింగ్ విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 2 గంటలు. ప్రతి సరైన జవాబుకూ 2 మార్కులు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. మరో విభాగంలో ఎనలిటికల్ రైటింగ్/ కాంటెక్చ్యువల్ రైటింగ్‌లో 2 వ్యాసాలు రాయాలి. వ్యవధి గంట.

పీజీ పరీక్షలో..
ఎకనామిక్స్ మినహా మిగిలిన ఎంఏ, ఎల్ఎల్ఎం కోర్సులు అన్నింటికీ పరీక్ష ఉమ్మడిగానే ఉంటుంది. ఇందులో 2 విభాగాలు. పార్ట్-1లో బహుళైచ్ఛిక ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. పరీక్ష వ్యవధి 2 గంటలు. రీడింగ్ కాంప్రహెన్షన్ 15, జనరల్ అండ్ క్వాంటిటేటివ్ రీజనింగ్ ఎబిలిటీ 15, సోషల్ అవేర్‌నెస్ 10 చొప్పున ప్రశ్నలు వస్తాయి. పార్ట్-2లో అభ్యర్థి ఎంచుకున్న కోర్సుకు సంబంధించి ఒక ప్రశ్నకు సమాధానం రాయాలి. ఈ విభాగం వ్యవధి ఒక గంట. ఎంఏ ఎడ్యుకేషన్ ఎంచుకున్నవారికి పార్ట్-2 ప్రత్యేకంగా ఉంటుంది. దీని వ్యవధి 45 నిమిషాలు. ఎకనామిక్స్ ఎంచుకున్నవారికి మైక్రో, మ్యాక్రో, క్వాంటిటేటివ్ ఎకనామిక్స్‌ల నుంచి 10 చొప్పున 30 ప్రశ్నలు వస్తాయి. అలాగే వీరు 2 వ్యాసాలు రాయాలి. మొత్తం వ్యవధి 2:30 గంటలు.

రాయితీ ఇలా...
బీఏ, బీఎస్సీ, బీఎస్సీ-బీఎడ్ ఏ కోర్సులో చేరినా తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.4 లక్షలలోపు ఉంటే పూర్తి ఫీజు మినహాయింపు లభిస్తుంది. వసతి కూడా ఉచితమే. వార్షికాదాయం రూ.4-8 లక్షల లోపు ఉంటే 75 శాతం, రూ.8-10 లక్షల మధ్య 50 శాతం, రూ.10-15 లక్షల మధ్య ఉంటే 25 శాతం ఫీజు, వసతిలో రాయితీ.

పీజీ అన్ని కోర్సులకూ రూ.2 లక్షల లోపు వార్షికాదాయం ఉంటే పూర్తి మినహాయింపు లభిస్తుంది. 2 నుంచి 4 లక్షల లోపు ఉంటే 75 శాతం, 4-6 లక్షల మధ్య ఉన్నవారికి 50 శాతం, 6-7 లక్షల మధ్య ఉంటే 25 శాతం ఫీజు తగ్గిస్తారు. రుణ సౌకర్యం ఉంది.

యూజీ కోర్సులకు ట్యూషన్, వసతి మొత్తం ఫీజు సుమారు రూ.12 లక్షలు. రెండేళ్ల పీజీ కోర్సులకు.. ఫీజు, వసతి నిమిత్తం మొత్తం రూ.4 లక్షలు చెల్లించాలి. ఎల్ఎల్ఎంకు రూ.2 లక్షలు. అన్ని కోర్సులకు ఆహారానికి నెలకు రూ.5000 నుంచి రూ.6000 వరకు వెచ్చించాలి.

ప్లేస్‌మెంట్లు:
ఎన్‌జీవోలు, పరిశోధన సంస్థలు, సీఎస్ఆర్ విభాగాలు, ఆంత్రప్రెన్యూర్, విద్యా సంస్థలు అవకాశం కల్పిస్తున్నాయి. పలు కంపెనీలు కోర్సు చివర్లో నియామకాలు చేపడతున్నాయి. ఇక్కడ పీజీ, ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ ఎడ్ కోర్సులు చదివినవారికి రూ.4.5 లక్షల వార్షిక వేతనంతో పలు సంస్థలు ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. అనుభవం ఉన్నవారికి ఇంతకంటే పెద్దమొత్తమే వెచ్చిస్తున్నాయి.

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

సీడ్యాక్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్
సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడ్యాక్) దేశవ్యాప్తంగా 570 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. **ప్రాజెక్ట్ అసోసియేట్ (30 ఖాళీలు):** సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్/ పీజీ డిగ్రీ/ పీహెచ్‌డీ
వయసు: 30 ఏళ్లు మించకూడదు.
2. **ప్రాజెక్ట్ ఇంజినీర్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (300 ఖాళీలు):** సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్/ పీజీ డిగ్రీ/ పీహెచ్‌డీ
అనుభవం: కనీసం 4 ఏళ్లు.
వయసు: 35 ఏళ్లు మించకూడదు.
3. **ప్రాజెక్ట్ మేనేజర్ / ప్రోగ్రామ్ మేనేజర్ / ప్రోగ్రామ్ డెలివరీ మేనేజర్ / నాలెడ్జ్ పార్టనర్/ సర్వీస్ అండ్ ఔట్‌రీచ్ మేనేజర్ (40 ఖాళీలు):** సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్/ పీజీ డిగ్రీ/ పీహెచ్‌డీ
అనుభవం: 9-15 ఏళ్లు.
వయసు: 50 ఏళ్లు మించకూడదు.
4. **సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ / మాడ్యూల్ లీడ్ / ప్రాజెక్ట్ లీడ్ / సర్వీస్ అండ్ ఔట్‌రీచ్ ఆఫీసర్ (200 ఖాళీలు):** సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్/ పీజీ డిగ్రీ/ పీహెచ్‌డీ
అనుభవం: 3-7 ఏళ్లు.
వయసు: 50 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20.02.2023
వెబ్‌సైట్: https://careers.cdac.in/advtndetails/CORPn3112023nE58YK

ఎయిమ్స్-రిషికేశ్‌లో సీనియర్ రెసిడెంట్లు
ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), రిషికేశ్ 62 నాన్ అకడమిక్ స్టాఫ్ (సీనియర్ రెసిడెంట్లు) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిగ్రీ/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ డీఎం/ ఎంసీహెచ్/ పీహెచ్‌డీ
వయసు: 45 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1200.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 22.02.2023
వెబ్‌సైట్:https://aiimsrishikesh.edu.in/

నిట్-హమీర్‌పుర్‌లో..
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్), హమీర్‌పుర్ 26 ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో బీఏ/ బీఎస్సీ/ బీఆర్క్/ యూజీ డిగ్రీ/ బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంఆర్క్/ ఎంటెక్/ పీహెచ్‌డీ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1000.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా.
చిరునామా: The Registrar National Institute of Technology Hamirpur Hamirpurn177 005, sH.P.z India.
దరఖాస్తుకు చివరి తేదీ: 10.03.2023
వెబ్‌సైట్: https://nith.ac.in/

అప్రెంటిస్

దీన్‌దయాళ్ పోర్ట్ అథారిటీలో...
దీన్‌దయాళ్ పోర్ట్ అథారిటీ 108 అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ (ఇంజినీరింగ్):** సంబంధిత స్పెషలైజేషన్‌లో ఇంజినీరింగ్ (మెకానికల్ / ఎలక్ట్రికల్ / సివిల్ / ఎలక్ట్రానిక్స్ / కంప్యూటర్ సైన్స్ / ఐటీ).
2. **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ (నాన్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్):** సంబంధిత స్పెషలైజేషన్‌లో బీకామ్/ బీసీఏ/ బీబీఏ/ బీఏ/ బీఎస్సీ
3. **డిప్లొమా అప్రెంటిస్:** సంబంధిత స్పెషలైజేషన్‌లో డిప్లొమా డిగ్రీ (మెకానికల్ / ఎలక్ట్రికల్ / సివిల్ / ఎలక్ట్రానిక్స్ / కంప్యూటర్ సైన్స్ / ఐటీ)
4. **ట్రేడ్ అప్రెంటిస్‌షిప్:** సంబంధిత స్పెషలైజేషన్‌లో ఐటీఐ/ గ్రాడ్యుయేషన్
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20.02.2023
వెబ్‌సైట్:www.deendayalport.gov.in/en/recruitment/

డీఆర్‌డీవో ఇన్‌మాస్‌లో ..
డీఆర్‌డీవోకు చెందిన దిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్ (ఇన్‌మాస్) ఏడాది శిక్షణకు అప్రెంటిస్ దరఖాస్తులు కోరుతోంది.
- **డిప్లొమా అప్రెంటిస్:** 20
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్:** 18

అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా, బీఎల్ఐఎస్సీ, బీఫార్మసీ, బీఎస్సీ
స్టైపెండ్: నెలకు డిప్లొమా అప్రెంటిస్‌కు రూ.8000, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.9000.
ఎంపిక: విద్యార్హతలో సాధించిన మార్కుల ఆధారంగా
దరఖాస్తుకు చివరి తేదీ: 22-02-2023.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in/